నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
30 డిసెంబర్
2025


### ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ అడిషనల్

# కలెక్టర్‌కు ఆకుల సతీష్ టీం ఫిర్యాదు




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం) :** నిజాంపేట్ సర్కిల్ నందు తురుక చెరువు నుండి వచ్చే మురికి నీరు వల్ల శ్రీనివాస్ నగర్ కాలనీ, పాపయ్య కుంట నేటి చెరువు మురికి చెరువుగా మారింది. భూగర్భ జలాలు కలుషితమవడం, వర్షాకాలంలో రోడ్డుపై నీరు రావడం, అంతేకాకుండా సర్వే నెంబరు 178, 179లో ది స్కూల్ ఆనుకొని ఉన్న పార్క్ స్థలం నందు ప్రగతి స్కూల్ వారు రూముల నిర్మాణం చేపట్టి వాటిని వినియోగిస్తున్నారని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. పార్కును శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులో తేవడం కాకుండా పార్కు నందు స్విమ్మింగ్ పూల్ ని పునరుద్ధరించి ప్రజా వినియోగంలోకి తేవాలని, పార్క్ కు స్వామి వివేకానంద పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ నిజాంపేట్ సర్కిల్ కార్యాలయంలో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ 2022 కు ముందు అప్పటి బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పిదం వల్ల తుర్కచెరువు నీళ్లు పాపయ్య కుంటలో కలపడం వల్ల మురికినీటి చెరువు తయారవుడమే కాకుండా పాపయ్య కుంట నుండి నీళ్లు చెరువులోకి వెళ్లడానికి నాలా నిర్మించకపోవడం, మురికి నీరు వల్ల భూగర్భ జలాలు కలుషితం అవడం జరిగింది. సమస్య పరిష్కారానికి రాజధాని స్కూల్ వద్ద నుంచి బండారు లేఔట్ నుండి వచ్చే ఎస్ ఎన్ డి పి నాలాకు తుర్కచెరువు నీళ్లు కలపడం వల్ల పాపయ్య కుంటను పరిరక్షించడమే కాకుండా భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడవచ్చని ఈ దిశగా నాలా నిర్మించాలని కోరారు. ప్రగతి స్కూల్ ఆనుకొని సర్వే నెంబర్ 178,179 నందు మూడెకరాల పార్క్ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడం, పార్క్ స్థలంలో రెండు రూములు నిర్మించుకొని ప్రగతి స్కూల్ వారు నివసించడం, పార్కులో శుభ్రం చేయకపోవడం వల్ల ప్రజా వినియోగం లేకుండా పోయిందని తెలిపారు. గత గ్రామపంచాయతీ సమయంలో కోటి రూపాయలు పై చిలుకు వెచ్చించి స్విమ్మింగ్ పూల్ నిర్మించినా కార్పొరేషన్ ఏర్పాటయ్యాక అభివృద్ధి చేయకపోవడం వల్ల ఈరోజు సిమ్మింగ్ పూల్ పై ఉన్న రేకుల షెడ్డు కోల్పోవడం జరిగింది. ఈ సమస్యపై గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా ప్రస్తుత డిప్యూటీ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం చూస్తే పార్క్ ను కాపాడాలని ఆలోచన లేనట్టుగానే కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మురికి నీటి సమస్యను పరిష్కరించే విధంగా నాలా ఏర్పాటు చేసి ప్రగతి స్కూల్ పక్కనే పార్క్ స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమంగా నిర్మించిన గదులను కూల్చివేసి పార్కు మొత్తం శుభ్రం చేసి ప్రజా వినియోగంలోకి తేవాలని కోరారు. స్విమ్మింగ్ పూల్ ని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, ఈ పార్క్ కి స్వామి వివేకానందాన్ని నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఆంజనేయులు, పాండు, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఖ

# రైతులందరికీ సరిపడా యూరియాను అందించాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**





**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 29.(నినాదం):** రాష్ట్రంలో ప్రతి రైతుకు పంటకు సరిపడినంత యూరియా తప్పనిసరిగా అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని స్పష్టం చేశారు. రైతులు పండించబోయే యాసంగి పంటకు సంబంధించి అవసరమైనంత మేరకు యూరియా అందుబాటులో ఉందని వివరించారు. రైతులకు యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని పేర్కొన్నారు. అతి త్వరలోనే అన్ని జిల్లాలలో యూరియా బుకింగ్ కోసం, ఫర్టిలైజర్ బుకింగ్ అప్లికేషన్ అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. రైతులు, ఎరువుల కొరత అంటూ వస్తున్న పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఎరువుల కృత్రిమ సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోజువారీగా యూరియా అమ్మకాలకు సంబంధించి ప్రారంభ నిల్వ, ముగింపు నిల్వ వివరాలను తమకు అందజేయాలని చెప్పారు. ఇకనుంచి ఉదయం ఏడు గంటలకు కాకుండా, ఆరు గంటల నుంచే రైతులకు యూరియా అమ్మకాలు ప్రారంభించాలని చెప్పారు. యూరియా కొనుగోలుకు వచ్చిన రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంటు, త్రాగునీరు తదితర వసతులు కల్పించాలని అన్నారు. యూరియా పంపిణీలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న రాష్ట్రస్థాయి హెల్ప్ లైన్ నంబరు 18005995779 ను సంప్రదించవచ్చునని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని తెలిపారు. అందుబాటులో ఉన్న యూరియా మొత్తాన్ని, రైతుల అవసరాల మేరకు పకడ్బందీగా పంపిణీ చేయాలని సూచించారు. అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని, యూరియా కొరత అంటూ వస్తున్న పుకార్లను నమ్మవద్దని రైతులకు సూచించారు. యూరియా పంపిణీ విషయంపై రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు యూరియా పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని తెలిపారు. ఖచ్చితంగా ఉదయం ఆరు గంటల నుంచి యూరియా అమ్మకాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు నట్టల నివారణ పంపిణీ




**ఆర్మూర్, డిసెంబర్29 (నినాదం) :** వేల్పూర్ మండలం లోని అంక్సాపూర్, గ్రామంలో గొర్రెలకు నాట్టల నివారణ మందులు పంపిణీ, చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. నట్టాల నివారణ మందుల పంపిణీ, గొర్రెల వ్యాధుల చికిత్స నివారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పశు వైద్య వైద్యాధికారి డాక్టర్ సంతోష్ రెడ్డి, పశువైద్య సిబ్బంది విచ్చేసి గొర్రెలకు నష్టాలు నివారణ మందు పంపిణీ చేయడం కాకుండా, గొర్రెలకు వ్యాధులు ఉంటే చికిత్సలు చికిత్సలు చేయడం జరిగిందని పశువైద్యాధికారి తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ నేరోళ్ల రాజేశ్వర్ లు నట్టల నివారణ పంపిణీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్య అధికారి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు త్రాగించుకోవాలని తెలిపారు నట్టల మందులు తాగించని యెడల నట్టలు రక్తాన్ని పీలుస్తాయి కావున జీవాలు రక్తహీనతకు గురి అవుతాయి, దీనివలన రోగాలకు గురి అవుతాయని, శరీర ఎదుగుదల సరిగా ఉండకపోవడం వలన పునరుత్పత్తి తగ్గుతుంది. కావున నట్టాల నివారణ మందులు తప్పకుండా తాగించుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పి సురేష్, జె. వి.వో. అబ్దుల్ జావిద్, గోపాలమిత్ర, రైతులు, పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే రాగ్యానాయక్

# సేవలు మరువలేనివి

**సూర్యాపేట డిసెంబర్ 29 ( నినాదం) :** లంబాడి జాతికి మాజీ ఎమ్మెల్యే రాగ్య నాయక్ చేసిన సేవలు మరువలేనివని ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ చివ్వెంల మండల అధ్యక్షులు, ధరావత్ వీరన్న నాయక్ లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ లో ఏఐబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్ అధ్యక్షతన రాగ్య నాయక్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన లంబాడీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీనీ వేదికగా చేసుకొని రాగ్య నాయక్ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆ ప్రాంత అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐబీఎస్ఎస్ యూత్ అధ్యక్షులు లావుడ్య బాలాజీ నాయక్, సంఘం పట్టణ అధ్యక్షులు భూక్యా మహేష్ నాయక్, నాయకులు వివి నాయక్, అజయ్ నాయక్, బబ్బులాల్ నాయక్, ధారసింగ్ నాయక్, హరి నాయక్, రెడ్డి నాయక్, గుగులోతు వెంకన్న నాయక్, పాండు నాయక్, చత్రు నాయక్, రాజేష్ నాయక్, పాండు నాయక్, లోకా నాయక్ పాల్గొన్నారు.



# నేలకొండపల్లి నడిబొడ్డున మద్యం విక్రయాలు

**ఏరులై పారుతున్న మద్యం**
**వ్యాపారం చోద్యం చూస్తున్న అధికారులు**





**పాలేరు డిసెంబర్ 29 ( నినాదం) :** నేలకొండపల్లి మండల పరిధిలో 24 గంటల మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. రెస్టారెంట్ల ను తలపిస్తున్న వైన్స షాపులు దర్జాగా మద్యం షాపులలో సిటింగ్ ఏర్పాటు. హోల్సేల్ కోసం ఏకంగా రెండు షాపులు కేటాయింపు. అదనపు ధరలతో విక్రయాలు. చోద్యం చూస్తున్న అధికారులు,సంబంధిత శాఖ అధికారులు మత్తులో జోగుతున్నారా అనే విమర్శలు,వినవస్తున్నాయి. ఇది నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లో దందా. ఖమ్మం జిల్లా లోని నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లో మద్యం సిండికేట్ వ్యాపారం జోరుగా సాగుతుంది. ఒక్క నేలకొండపల్లి మండలంలోనే మొత్తం ఐదు దుకాణాలు ఉన్నాయి. కానీ ఒక్కటి కూడ నిబంధనలు పాటించటం లేదు. వైన్స్ షాపులలో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కనీసం పర్మిట్ రూమ్ లకు అనుమతి కూడ తీసుకోకుండా. దర్జాగా మద్యం దుకాణాలలో సిటింగ్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకో వటం లేదు. కనీసం అటు వైపు కూడ తొంగిచూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి, ఇక పల్లెలలో పుట్టగొడుగులా పుట్టుకొస్తున్నాయి. బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసేందుకు నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా రెండు మద్యం దుకాణాలనే హోల్ సేల్ విక్రయాల కోసం కేటాయించరంటే ఎక్సైజ్ శాఖ ఏ మాత్రం పని చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. అంతేనా బెల్ట్ షాపులకు ఒక్కో క్వార్టర్ కు రూ. 20 అదనంగా విక్రయిస్తున్నారు. మరి బెల్షపు విక్రయదారులు ఏ మేరకు విక్రయస్తున్నారో మందు బాబులకే తెలియాలి. చెరువుమాధారం,రాజేశ్వరపురం లోని మద్యం దుకాణాలను అక్కడ నుంచి ఎత్తివేసి నేలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయటంతో అక్కడ మందు ప్రియులు బెల్ట్ షాపుల,వద్ద అదనంగా ధరలు చెల్లించి తీసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా గ్రామాలకు మంజూరైన మద్యం దుకాణాలను మా గ్రామాలలోనే ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వీటి పై ఆందోళనలు చేయాలని గ్రామస్తులు తీర్మానించారు.

**సిండికేటుగా మారి...**

మద్యం,విక్రయాల నుంచి భారీగా దండుకునేందుకు మద్యం వ్యాపారులు సిండికేట్గా మారారు. దీంతో వారు చెప్పిందే ధరలు. వారు నిర? యాలు సర్వాధికారాలు. ప్రభుత్వం లెక్కలో లేని బెల్టాపుల నుంచి ప్రతీ రోజు అదనం ధరలతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇవన్నీ ఎక్సైజ్ శాఖ కు తెలియదంటా. కనీసం మొక్కుబడిగా కూడ తనిఖీలు చేయటం లేదంటే శాఖ అధికారుల తీరు ఉంది. నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లు గా శాఖ తీరు ఉందని పలువురు చర్చించు కుంటున్నారు. రెండు దుకాణాలు పక్కపక్కనే బహిరంగంగానే హోల్ సేల్ కోసం ఏర్పాటు చేసిన మౌనం ఎందుకు వహిస్తున్నారో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఇవన్నీ దర్జాగా సాగుతున్న శాఖ అధికారులకు కనపడటం లేదా.. మద్యం మత్తులో జోగుతున్నారా అనే విషయం సర్కిల్ లో చర్చంశనీయంగా మారింది. ఈ విషయ పై సంబంధిత అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నింగా అందుబాటులో లేరు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లో జోరుగా సాగుతున్న బెల్టాపుల నిర్వహణ. హోల్సేల్ విక్రయాలు. సిటింగ్ వ్యవహారాల పై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే మరి.

# వాయిల సింగారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**ఉద్యోగాన్ని వదులుకొని**
**రాజకీయాల వైపుఅడుగుపెట్టడం**
**అభినందనీయం ..**
**గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి**
**తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలి**
**ఎంపీడీవో హరిసింగ్ నాయక్...**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** గ్రామ పంచాయితీ ఎన్నికలలో అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేసి సర్పంచ్ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శ్రీనివాసు ను అనంతగిరి మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు సోమవారం కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఎంపీడీవో హరిసింగ్ మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టిట్ గా శ్రీనివాస్ గ్రామానికి అందించిన సేవలను కొనియాడారు. ప్రజలకు సేవలు అందించేందుకు ఉద్యోగం వదులుకొని రాజకీయాల వైపు అడుగుపెట్టిన శ్రీనివాస్ భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల ఉపాధి హామీ పథకం ఇన్ చార్జి ఏపీవో నూకబత్తిని వెంకన్న, టెక్కికల్ అసిస్టెంట్లు శ్రీలక్ష్మి, సురేష్, స్రవంతి, సీవో మహేష్ పంచాయితీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మంచినీరు, డ్రైనేజ్ సమస్యలపై హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ మేనేజర్ కు వినతి

**ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 ( నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం హెచ్ ఏ ఎల్, ఇతర కాలనీలకు సంబంధించిన మంచినీటి సరఫరా, డ్రైనేజీల సమస్యలు తక్షణమే శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని జలమండలి శాఖ మేనేజర్ కు ఫాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్ ఫిర్యాదు చేశారు. సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో మెట్టుగూడ ప్రెసిడెంట్ పి గోపాల్ యాదవ్, సమ్మయ్య గణేష్, ఆదర్శ నగర్ ప్రెసిడెంట్ ఎస్ గోపాల్ యాదవ్, జహీరుద్దీన్ నాగేందర్, ఈశ్వర్ రెడ్డి జయరాం, నరేందర్ వెంకటేష్ మాధవి హరీష్ కాల్ మీ వాసులు పాల్గొన్నారు.

### జవహర్‌నగర్ విశ్వకర్మ హక్కుల సాధన

## సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**జవహర్ నగర్, డిసెంబర్ 29 ( నినాదం):** జవహర్ నగర్ సర్కిల్ పరిధిలో మహంకాళి టెంపుల్ గుడి ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి జవనగర్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవనగర్ బిసి ఐక్యవేదిక ,(బిసి జేఏసీ )అధ్యక్షులు మారోజు సోమచారి హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ, బీసీ సమాజం హక్కుల కోసం ఉద్యమించాలని అతి తొందరలోనే బీసీ సమాజానికి 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేయాలని, త్యాగాల సమాజమైన విశ్వబ్రాహ్మణ సమాజానికి ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను వారి అభివృద్ధికి కేటాయించాలని, 50 ఏళ్లకే వృద్ధప్యపింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షులు కేశవుల రాంబ్రహ్మాచారి, గౌరవాధ్యక్షులు రాళ్ల బండి భైరవ చారి, ప్రధాన కార్యదర్శి వడ్ల యాదగిరి చారి, కోశాధికారి పెద్దోజు యాదగిరి చారి, ఉపాధ్యక్షులు సింగోజ సత్యం చారి, ప్రచార కార్యదర్శి గొల్లపల్లి వెంకటేష్ చారి, గౌరవ సలదారులు రాళ్ల బండి సదానంద చారి, గాలయ చారి, సాగర్ చారి, చంద్రశేఖర్ చారి, కాసోజు నరసింహాచారి, నాగరాజుచారి, వాచర్ల నరసింహ చారి, మైలారం వీరాచారి, పూసోజు సోమాచారి, రాజు చారి, బ్రహ్మచారి, శైలష్ చారి, రవీందర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

### చెన్నాపురంను ప్రత్యేక డివిజన్‌గా

## ఏర్పాటుకు సహకరించండి

**జిల్లా కలెక్టరేట్లో వినతి పత్రం సమర్పణ**



**జవహర్ నగర్, డిసెంబర్ 29 (నినాదం) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని జవహర్ నగర్ లోని చెన్నాపురం నుండి అంబేద్కర్ నగర్ వరకు ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలంటూ సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణిలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుడు జింక నాగులు ముదిరాజ్ మాట్లాడుతూ చెన్నాపురం నుండి అంబేద్కర్ నగర్ వరకు సుమారు 50 కాలనీలు నెలవై ఉన్నాయని వీరి జనాభా దాదాపు లక్ష పైచిలుకు ఉందని ఇంతటి జనాభా కలిగిన ప్రాంతానికి ప్రత్యేక మైన డివిజన్ ఎంతో అవసరమన్నారు. ఓట్ల ప్రాతిపదిక నే గాక జనాభా ప్రాతిపదికన కూడా పరిగణలోకి తీసుకొని చెన్నాపురం ను ప్రత్యేకమైన డివిజన్ గాఏర్పాటు చేయాలని కోరారు. గత 30 ఏళ్లుగా జవహర్ నగర్ వెనుకబాటుకు గురైందని అభివృద్ధికి ఆమడ దూరంలో జవహర్ నగర్ ప్రజలు నివసిస్తున్నారని మూల్గే నక్క మీద తాటి పండు పడ్డ చందంగా డంపింగ్ యార్డ్ వాసనతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని డంపింగ్ యార్డ్ వల్ల వచ్చే దుర్వాసనతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి చెన్నాపురంను ప్రత్యేకమైన డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దులు యాదవ్, అనిల్ ముదిరాజ్ ,గూడెల్లి సురేష్, శివకుమార్ గౌడ్, జావిద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తాచాటుతుంది

**మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**



**వికారాబాద్, డిసెంబర్ 29(నినాదం ):** త్వరలో నిర్వహించనున్న మునిసిప్పాలిటీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్తా చాటుతోందని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో కొందరు బి ఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన తాండూరు మున్సిపల్ వార్డ్ నెంబర్ ఆరవ కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వెంకటేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ప్రతి ఎన్నికల్లో కార్యకర్తలు కలిసి పని చేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. తాండూరు మున్సిపాలిటీ మరోమారు బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్స్ అందజేత




**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 29 (నినాదం) :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీ భాను నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని వాలంటీర్లకు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రకృతి మాత్రమే నిస్వార్థమైన ప్రేమ అందిస్తాయని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్ర సూర్తిగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏడు రోజుల క్యాంపులో భాగంగా విద్యార్థులచే వివిధ కార్యక్రమాలు నిర్వహించిన ప్రోగ్రాం ఆఫీసర్లు చీకూరి కృష?, గోరంట్ల నవీన్ కుమార్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కళాశాల సిబ్బంది ప్రసాద్, వాసు, లలిత, ప్రతాప్ ,వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 30 డిసెంబర్ 2025


# జర్నలిస్టులకు గూడు దక్కేవరకు ఎర్రజెండా అండ

## నిర్మల్ జర్నలిస్టుల దీక్షకు సీపీఐ రాష్ట్ర, జిల్లా నేతల సంఘీభావం




**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 29 (నినాదం):** నిర్మల్ జిల్లా జర్నలిస్టులు తమ న్యాయమైన ఇళ్ల స్థలాల సాధన కోసం చేపట్టిన పోరాటం నేటితో 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ముందు జరుగుతున్న దీక్షా శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, జిల్లా కార్యదర్శి భుక్య రమేష్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎస్. విలాస్, సీనియర్ నాయకులు ఎస్.ఎన్ రెడ్డి, శ్రీనివాసచారి సందర్శించి జర్నలిస్టులకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం వారం రోజులుగా వణికించే చలిలో నడిరోడ్డుపై దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం ఇచ్చే వరకు సీపీఐ పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని, ఈ పోరాటంలో జర్నలిస్టులకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టుల చుట్టూ తిరిగే నాయకులు, గెలిచిన తర్వాత వారి సమస్యలను విస్మరించడం వారి కపట నీతికి నిదర్శనం. భూబకాసురులకు వందల ఎకరాలు ధారాదత్తం చేస్తున్న ఈ పాలకులు, సమాజానికి దిశానిర్దేశం చేసే జర్నలిస్టులకు కొన్ని గజాల స్థలం ఇవ్వడానికి కోర్టు కేసుల సాకులు చెప్పడం హాస్యాస్పదం" అని ధ్వజమెత్తారు. అధికారులు ఏసీ గదుల నుండి బయటకు వచ్చి క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల ఆవేదనను చూడాలని, తక్షణమే ఇళ్ల స్థలాల కేటాయింపుపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కలమెత్తిన జర్నలిస్టులు కదం తొక్కితే పాలకుల పునాదులు కదులుతాయని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో జర్నలిస్టులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం



**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 29 ( నినాదం):**
ధర్మపురి పట్టణ కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. సన్రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 350 పైగా పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ్ సుధాకర్ రావు జన్మదిన సందర్భంగా బీజేపి నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మపురి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసారు. ఉచిత వైద్య శిబిరం అనంతరం కూరగాయల మార్కెట్ యార్డులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ , మండల , నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నేడు వైకుంఠ ఏకాదశి




**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 29 ( నినాదం)**
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఉదయం 4 గంటలకు ప్రత్యేకంగా అలంకరించిన పుష్ప వేదికపై శ్రీయోగానంద , ఉగ్ర నరసింహ స్వామి మరియు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను ఆసీనుల చేసి వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలను వేదపండితులు అర్చకులు నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 5 గంటలకు స్వామివారి దర్శనం కోసం ఉత్తర ద్వారం పూజ చేసి ద్వారం తెరుస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఈవో తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను అదనపు ఎస్పీ పరిశీలించారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్యూలైన్ల ఏర్పాటుతో పాటు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను పరిశీలించారు. అదనపు ఎస్పీ వెంటజగిత్యాల డీఎస్పీ రఘుచందర్ , సీ ఐ రాం నర్సింహారెడ్డి ఎస్ ఐ లు మహేష్ , ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ముక్కోటి ఏకాదశి ట్రాఫిక్ ఆంక్షలు ...

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారల దర్శనం కోసం వచ్చే భక్తుల వాహనాలకు పోలీసులు పలు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఏ వాహనానికి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు అనుమతి లేదని ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తమ వాహనాలను సూచించిన పార్కింగ్ స్థలాల్లో మాత్రమే నిలుపాలని కోరారు. భక్తులు తమ వాహనాలను నంది విగ్రహం చౌరస్తా, కూరగాయల మార్కెట్, హరిత హొటల్, మంగళిగడ్డ, బ్రాహ్మణ సంఘం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసి కాలినడకతో ఆలయానికి వెళ్లి స్వామి దర్శనం చేసుకోవాలని సీ ఐ రాం నర్సింహారెడ్డి కోరారు.



# పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ



**మహాముత్తారం, డిసెంబర్ 29(నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రం లోని పోలీస్‌స్టేషన్‌ను కాటారం డీఎస్పీ సూర్యనారా యణ తనిఖీ చేశారు. సోమవారం వార్షిక తనిఖీలో బాగంగా పోలీస్‌స్టేష న్‌ను సందర్శించిన ఆయన రికార్డ్స్, పోలీసు సిబ్బంది కిట్స్ ను తనిఖీ చేసి, వారి పని విధానాన్ని తెలుసుకొని, పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం కావడంతో అన్ని సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగ నిర్వహణ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో కాటారం సిఐ నాగార్జున రావు , పి మహేందర్ కుమార్, ఎస్ఐ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన నూతన సర్పంచులు




**నిర్మల్ ప్రతినిధి,(ముధోల్)డిసెంబర్ 29(నినాదం):**
మండల కేంద్రమైన ముధోల్‌లో ఎస్సై బిట్ల పెర్సిస్‌ను సర్పంచ్లు కలిశారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన మండలంలోని మచ్కల్, రాంటేక్, ముద్గల్ ఆత్మ స్వరూప్,గంగాధర్, గణపతి లు సోమవారం ఎస్సై ను మర్యాదపూర్వకంగా పోలీస్ స్టేషన్ లో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు.. మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పిస్తూ ప్రజల అందరితో మమేకమై అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. తమ గ్రామాలు ప్రశాంతమైన వాతావరణంలోనే ఉంటాయని ఏమైనా సంఘటనలు జరిగితే మీ దృష్టికి తీసుకు వస్తామని తెలిపారు.

# గర్రెపల్లి వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక





**సుల్తానాబాద్, డిసెంబర్ 29(నినాదం):**
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేష న్ నూతన కమి టీ ఎన్నికలు నిర్వహించారు. నూ తన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వీర గొని రమేష్ గౌడ్, అధ్యక్షుడిగా మాదాసు రామేశ్వరరావు, ప్ర ధాన కార్య దర్శిగా కుందేళ్ళ శ్రీనివాస్, ఉపాధ్య క్షు డిగా గోసికొండ రాజు, సలహాదారుడిగా కన్న కొ మురయ్య గౌడ్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



**సుల్తానాబాద్, డిసెంబర్ 29(నినాదం):**
అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉం డాలని సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామా నికి చెందిన జాగ ృతి నాయకుడు బొంకూర్ రమా దేవి ఐలయ్య యాదవ్ దంపతులు స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు చంద్రశేఖర్ శర్మ సత్యనారాయణ స్వా మి వ్రత పూజలను ఐలయ్య యాదవ్ కుటుంబ సభ్యులచే ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంత రం అయ్యప్ప స్వాములకు అన్న వితరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్య ప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు



**సుల్తానాబాద్, డిసెంబర్ 29(నినాదం):**
అసెంబ్లీ సమావేశాల నేపథ్యం లో సుల్తానాబాద్ మండలంలో సోమవారం తెల్లవారు జామున కా ట్నపల్లి, దుబ్బ పల్లి, చిన్నబొంకూర్, మియాపూర్ మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి, శ్రావణ్, రాజు, కొయ్యడ అరుణ్ గౌడ్ లనుపోలీసులు ముందస్తు గా అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల స మయంలో ప్రజ లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఈ సందర్భంగా మాజీ సర్పంచులు ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్ర శ్నించే గొంతులను అణిచివేసేందుకు ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శిం చారు. ప్రజా ప్రతినిధులు, నాయకుల మనోభావా లను దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకం గా రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధ ృతం చేస్తామని మాజీ సర్పంచులు హెచ్చరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం):**
రాష్ట్ర ప్రభుత్వం వద్ద సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పి ఆర్ టీ యూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావులకార్ వెంకటేష్ డిమాండ్ చేసారు. సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని, కామన్ సర్వీస్ రూల్స్ ద్వారా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలని, 2010 కి ముందు నియామకమైన ఉపాధ్యాయు లను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేసారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పదివేల సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా, స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ కల్పించాలన్నారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నా రు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారంతా మానసికంగా ఆందోళన చెందుతున్నారని, ఆర్థికంగానూ నష్టపోతున్నారని, ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫలితాలు రావాలంటే.. ఉద్యోగుల సహకారం ఎంతో ముఖ్యమన్న విషయాన్ని మరవొద్దన్నారు. వేలకోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి తమ సమస్యలు పెద్దవి కావని, మనసుంటే మార్గముంటుందన్నట్లుగా ప్రభుత్వం తలుచుకుంటే ప్రభుత్వం తలుచుకుంటే జాప్యం లేకుండా అమలు చేయొచ్చని, ఇది ఉద్యోగుల హక్కు అన్న విషయం కూడా ప్రభుత్వం గుర్తించాలన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు : కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం):**
జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి నేడొక ప్రకటన లో తెలిపారు. జిల్లా లో ఈ రోజు వరకు 4246 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా కి 22,368 మెట్రిక్ టన్నుల యూరియా సప్లై చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి సేల్ కౌంటర్ వద్ద షామియానా, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఉదయం 6.00 గంటల నుండి కౌంటర్ వద్ద యూరియా సేల్స్ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు మొక్క జొన్న సాగుకు సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతు న్నాయని రైతులకు భరోసానిచ్చారు. యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరా లో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కలెక్టర్ అట్టి ప్రకటన లో కోరారు.

## రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో సత్తా చాటిన ప్రసంగి డాన్స్ స్టూడియో

### చిన్నారులను అభినందించిన సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం):**
మిలీనియం శ్రీనివాస్ డాన్స్ అకాడమీ 25 సంవత్సరాల పూర్తి సందర్భంగా కె ఎం ఎస్ డాన్స్ స్టూడియో శుభమస్తు ఈవెంట్స్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కళాభవన్‌లో డిసెంబర్ 28 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి న ృత్య పోటీల్లో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో, ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి పలు బహుమతులు కైవసం చేసుకున్నారు. 7 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల జూనియర్ విభాగంలో నిర్వహించిన ఫోక్ డాన్స్ వెస్ట్రన్ డాన్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతుల మధ్య ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు పొందడం విశేషం.

ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థుల బహుమతులు:
జూనియర్ సోలో ఫోక్ డాన్స్ విభాగంలో ప్రథమ బహుమతి ప్రక ృతి సాధించిందనిరసగ్నా టీమ్ నుండి అవికా, సుధీక్ష, శ్రీనిధి, ప్రక ృతి, లాస్య జూనియర్ ఫోక్ గ్రూప్ డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. జూనియర్ సోలో డాన్స్ విభాగంలో లాస్య త ృతీయ బహుమతి సాధించిందని పేర్కొన్నారు. విద్యార్థుల న ృత్య ప్రదర్శనల్లో లయ, భావవ్యక్తీకరణ, శరీర నియంత్రణ, వేదికపై ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించాయని న్యాయనిరే?తలు ప్రశంసించారు. ఈ విజయం ప్రసంగి డాన్స్ స్టూడియోకే కాకుండా జమ్మికుంట పట్టణానికి గర్వకారణంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు. ఈ విజయాల వెనుక డాన్స్ మాస్టర్ల క ృషి, శిక్షణ విధానం కీలకమని పలువురు అభిప్రాయపడ్డారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో న ృత్యంపై ఆసక్తి, క్రమశిక్షణ, పోటీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్న విధానం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల న ృత్య ప్రదర్శనలను తిలకించి మంత్రముగ్ధులయ్యారు. జమ్మికుంట నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన ఈ ప్రతిభ భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ సత్తా చాటాలని ఆయన ఆకాంక్షిస్తూ విద్యార్థులు, మాస్టర్లను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే హైకోర్టు న్యాయవాది మరియు డాన్స్ మాస్టర్ కట్టా రమేష్, సినిమా కాస్టింగ్ డైరెక్టర్ రామక ృష?, న్యాయనిరే?త జూపాక ఉమా మహేశ్వర్ తదితరులు ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు మరియు శిక్షకులను అభినందిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రొప్రైటర్ ఎన్. శ్రీలత, డాన్స్ మాస్టర్లు ప్రసంగి మరియు కే. విశ్వరాజ్ విజేతలను అభినందించారు.

## పాఠ్యాంశ బోధనలో మెలకువలే కీలకం - కాంప్లెక్స్ హెచ్ఎం సురేందర్



**మహాముత్తారం, డిసెంబర్ 29(నినాదం):**
పాఠ్యంశ బోధనలో నూతన బోధనా మెలకువలే కీలమని కాంప్లెక్స్ హెచ్ఎం సురేందర్ అన్నారు. సోమవారం మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు మండలాల తెలుగు ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలుగు బోధనలో శ్రవణ-భాషణ, పఠన-లేఖన సామర్థ్యాలు, సంధి-సమాసాలు, అలంకారాలు ప్రాధాన్యం. మల్టీమీడియా, పవర్‌పాయింట్, ప్రాజెక్టుల ద్వారా బోధన మెరుగు పరచడానికై స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతగానో ఉపయోగ పడతాయని, ఇందులో ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, తెలుసుకోవలసిన అంశాలు అనేకం ఉంటాయన్నారు, వీటిపై ఉపాధ్యాయులు వారి నూతన పద్ధతులను ఏ రకంగా వినియోగిస్తున్నారో ఒకరి ద్వారా ఒకరు నేర్చుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. సమావేశాల్లో మోడల్ లెసన్‌లు , యాక్టివిటీలు చేపట్టడంతో పాటు అనేక పాఠ్యాంశ మెలకువల గురించి చర్చించడం జరిగింది. అనంతరం డిస్టిక్ రిసోర్స్ పర్సన్ సురేష్ మాట్లాడుతూ ఈ సమావేశాలు 2004 నుంచి కొఠారి కమిషన్ సిఫార్సుల మేరకు ఉపాధ్యాయులు నూతన పద్ధతులు నేర్చుకోవడానికి, పాఠ్యాంశములు పూర్తి చేయడానికి సహాయపడ తాయన్నారు. డిఆర్‌పి దారం రాజబాబు, సీనియర్ ఉపాధ్యాయులు శర్మ , జాటోత్ రాంసింగ్ , డిఆర్పి రాజు నాయక్ , జయశంకర్ సరస్వత సమితి అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


# నేరస్తులపట్ల కఠినంగా వ్యవహరించాలి

## జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు - వార్షిక క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించిన జిల్లా అదనపు ఎస్పీ

**కల్వకుర్తి, డిసెంబర్ 29 (నినాదం) :** ప్రజా భద్రతకు ఆటంకం కలిగించే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ సబ్ డివిజనల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల క్రైమ్ పరిస్థితులపై సమీక్ష సమావేశాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్ పి ఎన్ వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈసందర్భంగా సబ్ డివిజన్ వారీగా క్రైమ్ కేసులను పరిశీలిస్తూ, ఇటీవల నమోదైన వివిధ రకాల కేసుల విచారణ పురోగతిపై సమీక్ష చేపట్టారు. విచారణలు సమయానికి పూర్తి చేసి న్యాయపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని, ప్రజాభద్రతకు సంబంధించిన అంశాల్లో ఆలస్యం లేకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. కేసుల నమోదు నుండి దర్యాప్తు వరకు ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ, ప్రజల నమ్మకాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. నాణ్యమైన దర్యాప్తుతో నేరస్థులను శిక్షించడమే కాకుండా, నేరస్తులు కానీ వారి హక్కులను కాపాడటం పోలీసుల బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో


కల్వకుర్తి సబ్ డివిజన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి , సిఐలు నాగార్జున విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ లు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# చెరువులే ప్రాణకోటికి జీవనాధారం...

## కబ్జా కాకుండా చర్యలు తీసుకోండి - షామీర్పేట పెద్ద చెరువు లోని అక్రమ నిర్మాణాలను తొలగించాలి

## - టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ డిమాండ్

**కల్వకుర్తి, డిసెంబర్ 29 (నినాదం) :** ప్రజా భద్రతకు ఆటంకం కలిగించే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ సబ్ డివిజనల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల క్రైమ్ పరిస్థితులపై సమీక్ష సమావేశాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్ పి ఎన్ వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈసందర్భంగా సబ్ డివిజన్ వారీగా క్రైమ్ కేసులను పరిశీలిస్తూ, ఇటీవల నమోదైన వివిధ రకాల కేసుల విచారణ పురోగతిపై సమీక్ష చేపట్టారు. విచారణలు సమయానికి పూర్తి చేసి న్యాయపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని, ప్రజాభద్రతకు సంబంధించిన అంశాల్లో ఆలస్యం లేకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. కేసుల నమోదు నుండి దర్యాప్తు వరకు ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ, ప్రజల నమ్మకాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. నాణ్యమైన దర్యాప్తుతో నేరస్థులను శిక్షించడమే కాకుండా, నేరస్తులు కానీ వారి హక్కులను కాపాడటం పోలీసుల బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో


కల్వకుర్తి సబ్ డివిజన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి , సిఐలు నాగార్జున విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ లు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా

## అల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో వరుసగా ఐదవ వేతన ఒప్పందం కుదిర్చిన కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (నినాదం) :** కార్మికుల సంక్షేమానికి నిరంతరము కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ తెలిపారు. అల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, రంగారెడ్డి నగర్,ఐ.డి.ఏ కూకట్ పల్లి, యాజమాన్యంతో ఐదవ నూతన వేతన ఒప్పందం విజయవంతంగా ఏర్పాటు చేశారు. మూడు సంవత్సరాల కాలవ్యవధిగల వేతన ఒప్పందంలో ప్రతి కార్మికునికి, ప్రతినెల 12,000 పెరిగే విధంగా కంపెనీ యాజమాన్యంతో వేతన ఒప్పందంకు కృషిచేసిన శ్రమశక్తి అవార్డు గ్రహీత, కంపెనీ కార్మిక యూనియన్ అధ్యక్షులు కె.యం. ప్రతాప్ యాజమాన్యంతో నిర్వహించిన వేతన ఒప్పందంలో సఫలీకృతులయ్యారు. ఈ నూతన వేతన ఒప్పందం టి.అంజయ్య కార్మిక భవన్లో, రంగారెడ్డి జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ జే. శ్యాంసుందర్ సమక్షంలో, అల్ మైలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ జనరల్ మేనేజర్. కె వీర్రాజు, ప్రొడక్షన్ మేనేజర్ బి.హెచ్.వి. ఎస్.మూర్తి తో కలిసి నూతన వేతన ఒప్పందాన్ని కార్మిక యూనియన్ అధ్యక్షులు కె.యం.ప్రతాప్ సాధించారు. నూతన వేతన ఒప్పందం ద్వారా కార్మికులకు కలిగిన ప్రయోజనాలు.

1.నూతన వేతన ఒప్పందం .. 01-01-2025 నుండి 31-12-2027 వరకు జరిగింది.

పై అంశంతో కూడిన నూతన వేతన ఒప్పందం వలన సీనియర్ కార్మికులకు గతంలో 41,275 జీతం నుండి 53,275 కు పెరిగింది.

జూనియర్ కార్మికులకు పాత జీతం 34,518 రూపాయల నుండి 46,518 రూపాయలకు పెరిగింది.

2. రిటైర్మెంట్ గిఫ్ట్ 1,00,000 రూపాయల నుండి 1,50,000 లకు పెంచడం జరిగింది.

3. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి సంవత్సరానికి పూర్తి కుటుంబానికి రూపాయలు 2,00000 లకు పెంచడం జరిగింది.

4. ఇన్సూరెన్స్ పాలసీ గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంట్ (జిపిఏ) ను 5 లక్షల నుండి 10 లక్షల కు పెంచడం జరిగింది.

5. టూర్ అలవెన్స్ (ఎల్ టి ఏ) ప్రతి సంవత్సరం రూపాయలు 8,000 నుండి 10,000 లకు పెంచడం జరిగింది.

5. విద్యార్థులకు చేయూత:

1.కంపెనీలోని కార్మికుల పిల్లలు పదవ తరగతిలో 85% ఉత్తీర్ణతను సాధిస్తే, వారికి 7,500 రూపాయల క్యాష్ గిఫ్ట్ను మేనేజ్మెంట్ ఇచ్చేలా ఒప్పందం జరిగింది.

2. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 85% ఉత్తీర్ణతను సాధిస్తే,వారికి 10,000 రూపాయల క్యాష్ గిఫ్ట్ ను,3. డిగ్రీ/ బీటెక్ లో 85% ఉత్తీర్ణతను సాధించిన వారికి 12,000 రూపాయల క్యాష్ గిఫ్ట్ ను మేనేజ్మెంట్ వారు ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఈ నూతన ఒప్పందం జరుగుటకు కృషి చేసిన కార్మిక సంక్షేమ ప్రదాత కె.యం.ప్రతాప్ కు కృతజ్ఞతలను తెలియజేశారు. యూనియన్ నాయకులు, కార్మికులు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు :యం. శ్రీనివాసరెడ్డి, ఎస్.రామచందర్, ప్రధాన కార్యదర్శి, యం.శాంతారావ్, సంయుక్త కార్యదర్శి కె.మల్లికార్జున, ఆర్గనైజింగ్ సెక్రెటరీ యం.సురేష్,కోశాధికారి జయన్న, కమిటీ సభ్యులుడిఎస్. కృష్ణ, ఎస్ రాజు, పి.కుమార్, జి.చిన్నపరెడ్డి, ఎం. యాదగిరి గౌడ్, వి ఆర్ సి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా నేనావత్ అభిలాష్ జన్మదిన వేడుకలు

**చింతపల్లి, డిసెంబర్ 29(నినాదం) :** దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముద్దుల కుమారుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన మాతృమూర్తి తో కలిసి కేక్ కట్ చేసి పలువురు నాయకులకు తినిపించారు. అనంతరం పార్టీ నాయకులకు అభిలాష్ నాయక్ కు కేకు తినిపించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రవి, ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు, స్థానిక ఒకటో వార్డు సభ్యుడు వందనపు ఆంజనేయులు, ఉప సర్పంచ్ సిద్దిక్ బాబా, వార్డు సభ్యులు ఎండి జాఫర్, చెట్లపల్లి హరిప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ ఎండి సలీం, గడియ గౌరారం గ్రామ ఉపసర్పంచ్ ఆదిరాల కృష్ణయ్య, స్థానిక నాయకులు గుణమోని కొండల్ యాదవ్, కొప్పుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## లైఫ్ స్టార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం

**చింతపల్లి, డిసెంబరు 29(నినాదం) :** మండలంలోని గొడకొండ్ల (మాల్) లో ఏర్పాటుచేసిన లైఫ్ స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం సౌజనతో స్థానిక ఎక్స్ రోడ్డుపై పునరెడ్డి నరేందర్ రెడ్డి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 450 మందికి రక్త పరీక్షలు బీపీ పరీక్షలు నిర్వహించి కావాల్సిన మందులు ఉచితంగా అందజేసినట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పోలేపల్లి వినోద్ కుమార్ తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలతో తమ లైఫ్ స్టార్ హాస్పిటల్ లో కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చు తో వైద్య సేవలు అందిస్తునట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి, ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు వందనపు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,బీజేపీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్,సిద్దిక్ బాబా, సలీం, జహంగీర్, కుకడాపు రామకృష్ణ, వనం శేఖర్, గోవిందు యాదగిరి,కొప్పుల శ్రీను, దాచేపల్లి మధు, హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్స్ శ్రీనివాస్, మోహిన్, లక్ష్మణ్, సిబ్బంది వెంకటేష్, కృష్ణ, అశోక్, నరేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆఫీస్ లో

# ఏసీబీ సోదాలు



- డీజిల్ వినియోగంపై అవినీతి ఆరోపణలు... రికార్డులు అస్తవ్యస్తం...
- అనధికారికంగా ఉన్న 40 వేల రూపాయల పట్టివేత
- మీడియాతో ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీలో నెలకొన్న అవినీతి ఆరోపణలపై ఏసీబీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిఎస్పి విజయ్ కుమార్ తో కూడిన 12 మంది సభ్యులు మున్సిపాలిటీలో సోదాలను నిర్వహించారు. సోదా నిర్వహణ సమయంలో ఇతరులను లోనికి అనుమతించకుండా తలుపులు మూసివేసి ఒక్కొక్కరిగా ఉద్యోగులతో విచారణ జరిపారు. దాదాపు ఆరు గంటల పాటు విచారణ కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీలో రికార్డులు సరిగా లేవని, ఉద్యోగులకు సంబంధించిన అటెండెన్స్ వివరాలు పూర్తిగా నమోదు చేయకుండా వదిలివేసారని పేర్కొన్నారు. ఇన్ వార్డులో వచ్చిన ఫిర్యాదులు మరియు బయట ఉన్న ఫిర్యాదుల గురించి పట్టించుకోవడంలేదని వెల్లడించారు. మ్యూ టేషన్ వివరాలు సరిగా నమోదు చేయలేదని బిల్డింగ్ సంబంధించిన పర్మిషన్లు అనుమతులు సరిగా లేవని తెలిపారు. అనధికారికంగా టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్లో 41 117 రూపాయలు దొరికాయని వాటికి సంబంధించిన వివరాలు కానీ బిల్లులు కానీ సంబంధిత ఉద్యోగులు వివరణ ఇవ్వలేదన్నారు. ప్రతినిత్యం జెసిబి లెవెలింగ్ బ్లేడు కు 5000 రూపాయల బిల్లును డ్రా చేస్తున్నారని దానికి సంబంధించిన వివరాలు సైతం చూపలేదని, అదేవిధంగా మున్సిపాలిటీలో ఉన్న ఇతర వెహికిల్ ల యొక్క వినియోగం వాటికి సంబంధించిన బిల్లులు అధికారికంగా లేవనన్నారు. కోర్టుకు సంబంధించిన కేసులకు సంబంధించిన రికార్డులు సరైన విధంగా మైంటైన్ చేయడం లేదని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగి బోళ్ల సదానందం వద్ద ఫోన్ పే లో కొన్ని డబ్బులు ఉన్నాయని వాటికి సంబంధించిన వివరాలు సదానందం సమాధానం సరిగా లేకపోవడంతో ఆ ఫోను సీజ్ చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఉద్యోగుల సమాచారంతోపాటు వెహికల్ కు సంబంధించిన రిపేరు బిల్లులు సరిగా లేవని తమ సోదాలో తెలుసాయన్నారు. పూర్తి రికార్డులను తమ స్వాధీనం చేసుకొని వారం రోజుల్లో నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సోదాలలో ముగ్గురు సీఐలతో పాటు తొమ్మిది మంది సిబ్బంది పాల్గొన్నారు.

**8 గంటల పాటు కొనసాగిన సోదాలు...**


జమ్మికుంట మున్సిపాలిటీలో ఏసీబీ సోదాలు సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ నేతృత్వంలో 12 మంది సిబ్బంది పాల్గొని విచారణ చేశారు. ఏసీబీ దాడులు జరుగుతున్నాయి అన్న సమాచారంతో పట్టణ ప్రజలు ఏం జరుగుతుందో అని ఆసక్తిగా ఎదురు చూశారు. గతంలో జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో రాష్ట్రంలోనే మొదటి స్థానం రావడం అందరికీ తెలిసిన విషయమే. అలాంటి మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణలపై ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో ప్రజలు అవాక్కయ్యారు. ఎక్కువ శాతం అవకతవకలు సానిటరీ విభాగం లో జరిగాయని అలాగే టౌన్ ప్లానింగ్ విభాగంలో కూడా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**అన్ని తానై నడిపిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి...**

జమ్మికుంట మున్సిపాలిటీలో ఏ పని జరగాలన్న అవుట్సోర్సింగ్ ఉద్యోగి చెబితేనే జరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏ అధికారి వచ్చిన ఏ పాలకవర్గం ఉన్నప్పటికీ అన్ని తానై నడిపిస్తున్న ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి చేస్తున్న పనుల వల్ల మున్సిపాలిటీ పరువు పోతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపితే ఘోరమైన అక్రమాలు బయటికి వస్తాయని 2025 సంవత్సరానికి సంబంధించినవి కాకుండా గత ఐదేళ్ల కాలంలో జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై కూడా అధికారులు తనిఖీలు చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి : ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్

**వికారాబాద్, డిసెంబర్ 29(నినాదం):** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవరించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా వికారాబాద్ జిల్లా ఎస్పీ దారూర్ సర్కిల్ పరిధిలోని ధరూర్, బంట్వారం, కోట్ పల్లి పోలీస్ స్టేషన్లను సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్లలోని రికార్డులను, క్రైమ్ రిజిస్టర్లను పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలను పర్యవేక్షించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా స్టేషన్‌లో ఎలాంటి ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకూడదని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా చూడాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ప్రజలతో మమేకమై పనిచేస్తూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘు రాములు, బట్వారం ఎస్ఐ పి.



## విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలి:అమరచింత ఎస్ఐ స్వాతి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 29 (నినాదం) :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని అమరచింత ఎస్సై స్వాతి కోరారు. సోమవారం అమరచింత పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో మాజీ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులు దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలను అమరచింత ఎస్సై స్వాతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్వాతి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని అన్నారు. అనంతరం దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాష మాట్లాడుతూ దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని, ఆటల్లో ప్రతిభ కనబరచాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, కొక్కో, రన్నింగ్, రింగ్ బాల్, వాలీబాల్, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు, పాటల పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మమ్మ, శారదమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు , ఉపాధ్యాయురాలు మమత, జ్యోతి,హరిత, శ్రావణి, ఆనందలక్ష్మి , రాజేశ్వరి, విమల, షకీలా బేగం తదితరులు పాల్గొన్నారు



# పట్టుదలతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

## మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమల మహేష్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 29(నినాదం) :** పట్టుదల, సమన్వయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమల మహేష్ కోరారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రూప్ ఆఫ్కంపెనీ కార్యాలయంలో గోపాల్ పేట మండలం పొలికేపహాడ్ గ్రామ నూతన సర్పంచ్నక్క బంగారయ్య యాదవ్, వార్డు సభ్యులు మన్యం యాదవ్ లను మాజీ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమల మహేష్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో ఇండిపెండెంట్ గా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందడం హర్షనీయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే అన్ని నిధులను సద్వినియోగం చేసుకొని అత్యవసర పనులు ముందుగా చేసుకోవాలని కోరారు. ఆ తర్వాత ఒక్కొక్క పనిచేసుకుంటూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ప్రజలు నీపై నమ్మకం ఉంచి గెలిపించారని, వారికి ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరిస్తే భవిష్యత్తు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అనంతరం మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమల మహేష్, అఖిలపక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేబి నరసింహ, శంకర్, బలరాం, లవ కుమార్, బాలకృష్ణ, ఎండి.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు



